## జాతీయ అల్పసంఖ్యాక వర్గాల అభివృద్ధి & ఫైనాన్స్ కార్పోరేషన్

# National Minorities Development & Finance Corporation

(A Govt of India Undertaking, Ministry of Minority Affairs)

(భారత దేశ ప్రభుత్వ అండర్ టేకింగ్, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ)

Origin

**ఆవిర్భావం**

మైనారిటీల జాతీయ కమిషన్ చట్టం, 1992 ప్రకారం భారత దేశంలో ముస్లింలు, క్రిస్టియన్లు, బౌద్ధ మతస్థులు, సిక్కులు మరియు పార్సీలు అల్పసంఖ్యాక వర్గానికి చెందినవారు. 2001 సెన్సెస్ ప్రకారం ఈ అల్పసంఖ్య వర్గాల ప్రజలు మొత్తం జనాభాలో 18 .4 % ఉన్నారు. మొత్తం అల్పసంఖ్యాకుల జనాభా దాదాపు 18 .94 కోట్లు.




2001 సెన్సెస్ ప్రకారం వర్గాలవారీగా భారతదేశంలోని అల్పసంఖ్య వర్గాల ప్రజల విభజన:

| SNo. | Community | Population | %age of Minority Population |
|---|---|---|---|
| 1 | ముస్లింలు | 13,81,88,240 | 72.919% |
| 2 | క్రిస్టియన్లు | 02,40,80,016 | 12.707% |

| | | | |
|---|---|---|---|
| 3 | సిక్కులు | 01,92,15,730 | 10.140% |
| 4 | బౌద్ధ మతస్థులు | 79,55,207 | 04.198% |
| 5 | పార్సీలు | 69,601 | 00.037%. |




మైనారిటీల గురించి డా. గోపాల్ సింగ్ చేసిన అధ్యయనం మీద 1983 లో ప్రభుత్వానికి సమర్పించిన రిపోర్టు కడు నిరుపేదవారిలో అల్పసంఖ్యాక వర్గాల వారు అధిక సంఖ్యాకులని తెలిపింది.

భారత దేశానికి స్వతంత్రం వచ్చాక, ప్రభుత్వం అనేక దారిద్ర్య నిర్మూలనా పధకాలను, కార్యక్రమాలను ప్రవేశపెట్టింది. బ్యాంకులను జాతీయం చెయ్యడం ఈ ప్రయత్నంలో భాగమే. వ్యవసాయానికి, సాంప్రదాయ వృత్తులకు, హస్త కళలకు పరపతి కల్పించడమే ఈ జాతీయ బ్యాంకుల ముఖ్యోద్దేశం. వారి అవసరాలకు తగిన మేరకు మైనారిటీ వర్గాలు జాతీయ బ్యాంకులనుండి వారి వంతు పరపతిని పొందలేదని డా. గోపాల్ సింగ్ నివేదిక తెలిపింది. ఈ పరిస్థితి **నేషనల్ మైనారిటీ డెవలప్మెంట్ & ఫైనాన్స్ కార్పోరేషన్** (జాతీయ అల్పసంఖ్యాక వర్గాల అభివృద్ధి & ఫైనాన్స్ కార్పోరేషన్), **ఎం.ఎం.డి.ఎఫ్.సి.** రూపంలో అల్పసంఖ్యాక వర్గాలకు అదనంగా ఒక నిధులు సమకూర్చే సంస్థ ఏర్పాటుకు దారి తీసింది. అల్పసంఖ్యాక వర్గానికి చెందిన పేద ప్రజల ఆర్ధికాభివృద్ధికి తోడ్పడే లక్ష్యంతో 30 , సెప్టెంబర్, 1994 లో, కంపెనీ యాక్ట్ - 1956 , సెక్షన్ 25 కింద, **ఎం.ఎం.డి.ఎఫ్.సి** ని భారత ప్రభుత్వ **"సామాజిక న్యాయం & సాధికారత మంత్రిత్వ శాఖ"** అధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. మైనారిటీలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేకమైన శ్రద్ధపెట్టేందుకు 2005 లో భారత దేశ ప్రభుత్వం "**మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ**" అన్న ఒక కొత్త మంత్రిత్వ శాఖను ప్రవేశపెట్టింది. ఇప్పుడు , **ఎం.ఎం.డి.ఎఫ్.సి** తన లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి ఈ మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో పనిచేస్తుంది

LENDING SCHEMES
**ఋణాలు ఇచ్చే పథకాలు**

1) టర్మ్ లోన్ స్కీం

(ఈ పథకం వ్యక్తిగత లబ్ధిదారులకు ఉద్దేశించ బడింది.  ఇది ఎస్.సి.ఎ. ల ద్వారా అమలుచేయబడుతుంది)
టర్మ్ లోన్ స్కీం కింద రూ. 5 లక్షల వరకూ ఋణం ఇవ్వబడుతుంది. ప్రాజెక్టు ఖర్చులో 85 % వరకూ ఎన్.ఎం.డి.ఎఫ్.సి. ఇస్తుంది. అయితే ఈ మొత్తం రూ. 4 ,25 ,000 /- ను దాటకూడదు. ప్రాజెక్టు యొక్క మిగిలిన నిధులను ఎస్. సి.ఎ. మరియు లబ్ధిదారులు సమకూర్చుకోవలసి ఉంటుంది. ఒక 5 % ఖర్చును లబ్ధిదారులు స్వయంగా భరించవలసి ఉంటుంది. తక్కిన మొత్తంపై లబ్ధిదారుల నుండి సంవత్సరానికి 6 % చొప్పున వడ్డీ వసూలు చేయబడుతుంది.
వాణిజ్యపరంగా లాభసాటి అయిన, సాంకేతిక పరంగా సాధ్యపడే ఏ వ్యాపారానికైనా టర్మ్ లోన్ స్కీం కింద ఆర్థిక తోడ్పాటు లభిస్తుంది. సౌలభ్యం కొరకు ఈ క్రింది రంగాలు పేర్కొనబడ్డాయి:
వ్యవసాయ మరియు అనుబంధ రంగాలు
సాంకేతిక వ్యాపారాలు
చిన్న వ్యాపారాలు
చేతి వృత్తులు & సాంప్రదాయ జీవనోపాధులు
రవాణా & సేవా రంగం
పైన పేర్కొన్న రంగాలలో స్వయం ఉపాధి ప్రాజెక్టులు "ఇల్లస్ట్రేటివ్ లిస్ట్ ఆఫ్ స్కీమ్స్" కింద ఉదహరింపబడ్డాయి. ఈ లిస్టు కేవలం ఉదాహరణకే కాని మొత్తం లిస్టు కాదు.

2) మార్జిన్ మనీ లోన్ స్కీం
(ఈ పథకం వ్యక్తిగత లబ్ధిదారులకు ఉద్దేశించ బడింది.  ఇది ఎస్.సి.ఎ. ల ద్వారా అమలుచేయబడుతుంది)
బ్యాంకుల నుండి అప్పుతీసుకునే వారికి మార్జిన్ మనీ సహాయం ఇవ్వబడుతుంది. సాధారణంగా పబ్లిక్ సెక్టారు బ్యాంకులు ప్రాజెక్టు ఖరీదులో 60 % వరకూ అప్పుగా ఇచ్చి మిగతా 40 % మొత్తాన్ని లబ్ధిదారులను పెట్టుకోమంటారు. మార్గిన్ మనీ లోన్ స్కీం కింద ఎన్.ఎం.డి.ఎఫ్.సి. అర్హతగల లబ్ధిదారులకు బ్యాంకులు అడిగిన మార్జిన్ మొత్తాన్ని రుణంగా ఇస్తుంది.  ఇందుకుగాను ప్రాజెక్టు ఖరీదులో 25 % వరకూ, రూ. 1.25 లక్షలు దాటకుండా ఇవ్వడం జరుగుతుంది. ఎస్.సి.ఎ. మరియు లబ్ధిదారులు ఆ మిగతా మొత్తాన్ని కట్టవలసి ఉంటుంది. తగ్గుతూ వచ్చే మిగిలిన మొత్తంపై సంవత్సరానికి 3 % చొప్పున లబ్ధిదారుల నుండి వడ్డీ వసూలు చేయబడుతుంది.

3) ఎడ్యుకేషనల్ లోన్ స్కీం

(ఈ పథకం వ్యక్తిగత లబ్ధిదారులకు ఉద్దేశించ బడింది. ఇది ఎస్.సి.ఎ. ల ద్వారా అమలుచేయబడుతుంది)

అల్పసంఖ్యాక వర్గాలలోని పేద ప్రజలు ఉద్యోగావకాశాలు ఉన్న చదువులను చదువుకునే వెసులుబాటు కల్పించే ఉద్దేశ్యంతో ఎన్.ఎం.డి.ఎఫ్.సి. ఈ విద్యా రుణాల పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద రూ. 2.5 లక్షల వరకూ అందచేస్తారు. 5 సంవత్సరాలు దాటని వృత్తి లేక సాంకేతిక కోర్సులకు ప్రతి సంవత్సరం రూ.50,000 /- చొప్పున ఇవ్వడం జరుగుతుంది. ఈ నిమిత్తం ఎస్.సి.ఎ. లకు 1 % వడ్డీ చొప్పున నిధులు అందగా, లబ్ధిదారులకు 3 % వడ్డీకి నగదు అందచేయబడుతుంది. కోర్సు పూర్తయిన అయిదు సంవత్సరాలలోపు అప్పుతీసుకున్న మొత్తాన్ని కట్టవలసిఉంటుంది.

4. మైక్రో ఫైనాన్స్ స్కీం

(ఈ పథకం వ్యక్తిగత లబ్ధిదారులకు ఉద్దేశించ బడింది. ఇది ఎస్.సి.ఎ. ల ద్వారా, మరియు ప్రభుత్వేతర సంస్థల ద్వారా కూడా అమలుచేయబడుతుంది)

ఎన్.ఎం.డి.ఎఫ్.సి. ఈ సూక్ష్మ రుణాల పథకాన్ని 1998 లో ప్రవేశపెట్టింది. బంగ్లాదేశ్ లోని గ్రామీణ బ్యాంకు, మన దేశంలోని మహిళా, శిశు అభివృద్ధి శాఖ వారి రాష్ట్రీయ మహిళా కోశ్ మాదిరిలో ఈ పథకానికి రూపకల్పన జరిగింది. ఎంపిక చేసిన నిజాయితీ గల సంస్థలుగా పేరున్న ప్రభుత్వేతర సంస్థలు, వాటి అనుబంధ స్వయంసహాయక బృందాల ద్వారా నిరుపేద ప్రజలకు సూక్ష్మ రుణాన్ని అందించడమే ఈ పథకం యొక్క ఉద్దేశ్యం. ఈ పథకంలో లేకుండా లబ్ధిదారుల పెద్ద తతంగం చేతికి సత్వరంగా ఋణం అందచేయబడుతుంది. అయితే ఈ లబ్ధిదారులందరూ ఒక స్వయంసహాయక బృందంగా ఏర్పడి క్రమం తప్పక ఎంతో కొంతైనా డబ్బు దాచుకునే అలవాటు కలిగి ఉండాలి. ఈ పథకం కింద ఒక్కో లబ్ధిదారుకీ రూ. 25,000 /- వేల వరకూ ఋణం అందచేయబడుతుంది. ప్రభుత్వేతర సంస్థలకి సంవత్సరానికి 1 % వడ్డీ చొప్పున నిధులు అందచేయబడతాయి. ఈ సంస్థలు లబ్ధిదారులకు సంవత్సరానికి 5 % వడ్డీ చొప్పున రుణాలను మంజూరుచేస్తారు. లబ్ధిదారులు వారు అప్పుగా తీసుకున్న డబ్బును 36 నెలలలోపు తిరిగి చెల్లించాలి.

5) ఎస్.హెచ్.జి. లను ప్రోత్సహించేందుకు వడ్డీ లేని రుణాలు

(ఈ పథకాన్ని ప్రభుత్వేతర సంస్థల ద్వారా ఎన్.ఎం.డి.ఎఫ్.సి. స్వయంగా అమలుచేస్తుంది)

స్వయం సహాయ బృందాల (ఎస్.హెచ్.జి. ల) ప్రోత్సాహంకొరకు ప్రభుత్వేతర సంస్థలకు వడ్డీరహిత ఋణం రూపంలో నిధులు అందచేయబడతాయి. వెయ్యిమందితో కూడిన 50 ఎస్.హెచ్.జి.ల ఏర్పాటుకు, రూ. 2.15 లక్షల వరకూ ఋణం అందచేయబడుతుంది. అప్పుగా తీసుకున్న ఈ డబ్బును ఒక సంవత్సరం తర్వాత తిరిగి చెల్లించవలసిఉంది. ఇది ఎస్.హెచ్.జి. లు ఇచ్చే రుణాలలో 25 % గ్రాంటుగా మరియు వారు

పొదుపు చేసిన మొత్తంపై 5 % గా (పొదుపు మొత్తం గత సంవత్సరం కన్నా 10 % పెరిగినప్పుడు) సర్దుబాటు చేయబడుతుంది.

6. మహిళా సమృద్ధి యోజన

(ఈ పథకాన్ని ప్రభుత్వేతర సంస్థలు, ఎస్.సి.ఎ. లు అమలుచేస్తాయి)

మహిళా సమృద్ధి యోజన పథకం కింద దాదాపు 20 మంది ఉన్న మహిళా బృందాలకు ఏదైనా వారికి సరిపోయిన చేతిపనిలో శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణా కాలంలోనే వీరిని స్వయం సహాయక బృందాలుగా ఏర్పరచి, శిక్షణ పూర్తయిన తర్వాత ఆ స్వయంసహాయక బృందం సభ్యులకు సూక్ష్మ రుణాన్ని అందచేయడం జరుగుతుంది. శిక్షణా కాలం గరిష్ట నిడివి 6 నెలలు. గరిష్ట శిక్షణా వ్యయం, ఒక్కో ట్రైనీకి నెలకు రూ. 500 /-. శిక్షణాకాలంలో, శిక్షణ పొందుతున్నవారికి , నెలకు రూ. 250 /- విద్యార్థి వేతనంగా ఇస్తారు. శిక్షణా వ్యయాన్ని, విద్యార్థి వేతనాన్ని, గ్రాంట్ రూపంలో ఎన్.ఎం.డి.ఎఫ్.సి. భరిస్తుంది. శిక్షణ పూర్తయిన తర్వాత స్వయం సహాయక బృందం లోని ఒక్కో సభ్యురాలికీ అవసరం మేరకు, 4% వడ్డీ రేటుకి రూ. 25 ,0000 /- దాటకుండా సూక్ష్మ ఋణం అందచేయబడుతుంది.

7) మైనారిటీల క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం

2001 సెన్సస్ ఆధారంగా భారత ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దేశంలో అల్పసంఖ్యాక వర్గాలు అధిక సంఖ్యలో నివసిస్తున్న 338 గ్రామాలను గుర్తించింది. ఈ గ్రామాల్లో సామాజిక ఆర్థిక సూచికలు సగటు జాతీయ విలువలకన్నా తక్కువగా ఉన్నాయి. ఈ 338 గ్రామాలు (క్లస్టర్లు) 24 రాష్ట్రాలలో వ్యాపించి ఉన్నాయి.

1. ఎస్.సి.ఎ. ల వద్ద ఉన్న పరిమితమైన ఉపకరణ సౌకర్యాలతో, తక్కువ సిబ్బందితో ఎక్కువ మందికి ప్రయోజనం చేకూర్చడానికి, అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టడానికి ఎన్.ఎం.డి.ఎఫ్.సి. ఈ అర్బన్ (పట్టణ) కాన్సంట్రేషన్ టౌన్స్ ను మైనారిటీ క్లస్టర్లగా గుర్తించాలని నిర్ణయించుకుంది. ఈ క్లస్టర్ విధానంలో ఒక్కసారిగా అనేకమంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చవచ్చు.
2. మొట్టమొదట 2008 -09 లో, అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టడానికి ఎన్.ఎం.డి.ఎఫ్.సి. 40 క్లస్టర్లను ఎంపిక చేసింది. ఈ క్లస్టర్ల రాష్ట్రాలవారీ జాబితా ఎన్నెక్సర్ I లో పొందుపరచబడింది. 2009 -10 సంవత్సరంలో జాబితాలోని 338 నగరాల నుండి ఎంపిక చేసిన మరో 38 క్లస్టర్ల జాబితా ఎన్నెక్సర్ III లో పొందుపరచబడింది. ఈ కార్యక్రమాన్ని సంబంధిత ఎస్.సి.ఎ. లు నిర్వహిస్తాయి. అందుకు అవసరమైన తోడ్పాటును ఎన్.ఎం.డి.ఎఫ్.సి. అందిస్తుంది. ఒక్కో క్లస్టర్లో ఈ ప్రాజెక్టు మూడేళ్ళపాటు కొనసాగుతుంది.

3. 2009 -10 కాలంలో సంబంధిత ఎస్.సి.ఎ.లు వారి పరిధిలోని క్లస్టర్ ప్రాంతాలలో ఈ కార్యక్రమాలను తప్పనిసరిగా ఏర్పాటుచెయ్యాలి.

| | | |
|---|---|---|
| i. అవగాహనా కార్యక్రమం | - | 1 నం. |
| ii. టర్మ్ లోన్ | - | రూ.40.00 లక్షలు |
| iii. సూక్ష్మ రుణాలు | - | రూ.20.00 లక్షలు |
| iv. వృత్తి విద్యా శిక్షణ | - | 1 నం. |
| v. ఇ.డిపి. శిక్షణ | - | 1 నం. |
| vi. మహిళా సమృద్ధి యోజన | - | 1 నం. |
| vii. కంప్యూటర్ అప్లికేషన్ కోర్సు | - | 1 నం. |

ఎన్.ఎం.డి.ఎఫ్.సి. యొక్క మార్జిన్ మనీ పధకం, ఎన్.జి.ఓ. ల ద్వారా సూక్ష్మ రుణాల పధకంవంటి ఇతర పధకాల ద్వారా కూడా రుణాలను అందచేసే వెసులుబాటు ఎస్.సి.ఎ.లకు ఉంటుంది.

4. మైనారిటీ క్లస్టర్లు ఉన్న ప్రాంతాలలో అందుబాటులో ఉన్న సాధారణ పధకాలతో బాటు ఈ పధకం కూడా అమలులో ఉంటుంది. ఈ కార్యక్రమానికి మంజూరు కాబడిన నిధులు ఎస్.సి.ఎ.లు, ప్రధాన కార్యక్రామంలో పెండింగులో ఉన్న అంశాలతో సంబంధం లేకుండా వినియోగించవచ్చు. అయితే ఇందుకుగాను ప్రభుత్వ గ్యారంటీ ఉండిఉండాలి.

5. పైన పేర్కొన్న ఒక్కో పనినీ నిర్వహించి, ఈ కార్యక్రమాన్ని అమలుచేసేందుకు గాను ఇవ్వబడిన మార్గదర్శకాలు క్లుప్తంగా ఎన్నెక్సర్ - II లో ఇవ్వబడ్డాయి.

B ప్రోత్సాహక పధకాలు

1) వృత్తివిద్యా శిక్షణ

(ఈ పధకం వ్యక్తిగత లబ్ధిదారులకు ఉద్దేశింపబడింది. ఈ పధకం ఎస్.సి.ఎ. ల ద్వారా మాత్రమే అమలుచేయబడుతుంది )

ఉద్యోగాలలో చేరడానికి లేదా స్వయంఉపాధిని చేపట్టడానికి పనికివచ్చే విధంగా వారి నైపుణ్యాలను, పరిజ్ఞానాన్ని పెంచే వృత్తివిద్యా శిక్షణను అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన వ్యక్తులకు అందించే పధకాన్ని ఎన్.ఎం.డి.ఎఫ్.సి. ప్రవేశపెట్టింది. ఈ పధకం కింద ఎస్.సి.ఎ. లు వారి రాష్ట్రాలలో అవసరానికి తగిన వృత్తివిద్యా శిక్షణా కార్యక్రమాలను గుర్తింపు పొందిన స్థానిక శిక్షణా సంస్థల సహాయంతో నిర్వహిస్తారు. సాధారణంగా ఈ శిక్షణా కార్యక్రమాల వ్యవధి 6 నెలలకాలం ఉంటుంది. ఈ శిక్షణా కార్యక్రమాల కయ్యే వ్యయంలో 85 % ఖర్చును ఎన్.ఎం.డి.ఎఫ్.సి. గ్రాంటు రూపంలో ఇస్తుంది. తక్కిన 15 % ఖర్చును

ఎస్.సి.ఎ. లు భరిస్తాయి. నిధుల మంజూరు కోసం ఎస్.సి.ఎ.లు ఎన్.ఎం.డి.ఎఫ్.సి.కి, అందుకు నిర్దేశించిన ఫార్మాట్ లో వారి ప్రతిపాదనను పంపించవలసి ఉంటుంది.

2) చేతివృత్తుల పనివారికి మార్కెటింగ్ సహకారం

(ఈ పథకం వ్యక్తిగత చేతివృత్తి పనివారికీ, స్వయంసహాయక బృందాలకీ కూడా వర్తిస్తుంది. ఈ పథకాన్ని ఎస్.సి.ఎ. లు, ప్రభుత్వేతర సంస్థలూ కూడా అమలుచేస్తాయి)

చేతివృత్తుల పనివారు ఉత్పత్తి చేసిన సరుకులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించడానికి, ఉత్పత్తికి లాభసాటి ధర కల్పించడానికి తోడ్పడేందుకు, ఎంపిక చేసిన స్థలాల్లో ఎగ్జిబిషన్లు నిర్వహించేందుకు ఎన్.ఎం.డి.ఎఫ్.సి., ఎస్.సి.ఎ. ల నుండి ప్రభుత్వేతర సంస్థల నుండి ప్రతిపాదనలను ఆహ్వానిస్తుంది. ఈ ఎగ్జిబిషన్లలో అల్పసంఖ్యాక వర్గాల ప్రజలు తయారుచేసిన చేనేత/చేతివృత్తి ఉత్పత్తులు ప్రదర్శింపబడి, అమ్మబడతాయి. ఇటువంటి ఎగ్జిబిషన్లు `బయ్యర్ సెల్లర్ మీట్' (కొనుగోలుదారులు, అమ్మకందారులు కలుసుకోవడం) లను సానుకూల పరుస్తాయి. ఇది ఉత్పత్తి రూపకల్పనకి, స్వదేశంలో, విదేశాల్లో ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు మేరుగుపరచాదానికీ దోహద పడుతుంది. ఎగ్జిబిషన్ల ఏర్పాటుకోసం వచ్చిన ప్రతిపాదనలు క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత ఎగ్జిబిషన్ల ఏర్పాటుకు ఎన్.ఎం.డి.ఎఫ్.సి., నిధులు అందజేస్తుంది.

3) డిజైన్ రూపకల్పన / నైపుణ్యాల పెంపు తోడ్పాటు

(ఈ పథకం స్వయం సహాయక బృందాల సభ్యులకు వర్తిస్తుంది. ఈ పథకాన్ని ఎస్.సి.ఎ. మరియు ప్రభుత్వేతర సంస్థలు అమలుచేస్తాయి)

వేగంగా మారిపోతున్న లోకంలో ప్రజల, అభిరుచులు కూడా వేగంగా మారిపోతున్నాయి. కాబట్టి చేతిపనివారు ఉత్పత్తి చేసే చేనేత మరియు చేత్తో తయారు చేసిన ఉత్పత్తులు డిజైన్ పరంగాను, అందం పరంగాను సరికొత్తగా ఉండి, ధర తక్కువ ఉండాలి. ఈ సవాలును ఎదుర్కోవాలంటే చేతివృత్తుల పనివారికి కొత్త కొత్త డిజైన్లను తెలుసుకునే అవకాశం, వారి నైపుణ్యాలను పెంచుకోవడానికి అవసరమైన శిక్షణ అవసరం. అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన చేతివృత్తుల వారికి అటువంటి డిజైన్ రూపకల్పన / నైపుణ్యాల పెంపు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించే ప్రతిపాదనను ఎన్.ఎం.డి.ఎఫ్.సి, ఎస్.సి.ఎ. ల నుండి, ప్రభుత్వేతర సంస్థలనుండి స్వాగతిస్తుంది. ఈ ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత అటువంటి కార్యక్రమాల నిర్వహణకు ఎన్.ఎం.డి.ఎఫ్.సి, నిధులను మంజూరుచేస్తుంది.